LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

# జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంపుటి : 72 | సంచిక : 51 | 14.12.2001 శుక్రవారం | 12 పేజీలు | విడిప్రతి : రూ.3.00లు | జీవనప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

D.R. UTTHAMA ★★★ HOTEL

**డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు**

- వెజిటేరియన్ భోజనం Rs. 59/-
- నాన్ వెజిటేరియన్ భోజనం Rs. 74/-
- ప్రతి ఆదివారం నెల్లూరు స్పెషల్ ఫుడ్‌తో బఫే లంచ్ రూ. 160/- లకే (అన్ని టాక్స్‌లతో కలిపి).

*Signature Club Members only avail 20% Discount.*

Phones : 317777 - 10 Lines

# ఆదాల దెబ్బతో జిల్లారాజకీయం అల్లకల్లోలం!

నెల్లూరు రాజకీయ కోనేరులో సమైక్యంగా రాళ్లు విసిరి కలకలం రేపింది - ఆదాల ప్రభాకరరెడ్డి అనుబంధిత ఎమ్మెల్యేల బృందం. మంత్రివర్గ విస్తరణలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి అవకాశం కల్పించినప్పటి నుంచి జిల్లా ఎమ్మెల్యేలు కల్సికట్టుగా వున్న సంగతి తెల్సిందే. ఆదాల ప్రభాకరరెడ్డికి సంఘీభావంగా ముఖ్యమంత్రిని ఒప్పించడానికి ఏకమైన వీరి అనుబంధం ఎందువల్లనో ప్రగాఢమై పోయింది. ప్రభాకరరెడ్డికి పదవి పోయిందన్న దుగ్ధ కంటే చంద్రమోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి నెత్తిన పెట్టుకున్నాడన్న ఆక్రోశం వీరిలో ఏకీభావం కల్గించినట్లుంది. వీరికి దగ్గరగా జరగడానికి చంద్రమోహన్‌రెడ్డి ప్రయత్నించే కొద్ది మరింత దూరం జరిగిపోతున్నారు.

**ముఖ్యమంత్రి గడ్డం పట్టుకుని బ్రతిమలాడినా ఎమ్మెల్యేలు ఒక్క మెట్టు కూడా దిగకపోవడం ఆశ్చర్యం కలిగిస్తూంది.**

ఎమ్మెల్యేల అసమ్మతి ఎంత సేపు - ముఖ్యమంత్రి పిల్చి మొట్టికాయ వేస్తే ఈ వేడి చల్లారి పోతుంది అనుకున్నారు అందరు. కాని అది నిజం కాలేదు. ఎమ్మెల్యేల బృందం నెల్లూరుకు బయలు దేరకుండా, నిల్పడానికి ఇటు చంద్రమోహన్‌రెడ్డి, అటు చంద్రబాబు నాయుడు గట్టి ప్రయత్నమే చేశారు. 12తేది సాయంత్రం వీరు అయిదుగురిని పిల్పించి 40 నిముషాల పాటు నచ్చచెప్పాడు చంద్రబాబు. మంత్రివర్గ నిర్ణయంలో పొరపాటు జరిగిపోయింది, త్వరలో దాన్ని సరిదిద్దుకుందాము, చంద్రమోహన్‌రెడ్డి మీరు ఏమి చెప్తే అది చేసేటట్లు చూస్తాను, మాట వినకుంటే పీకి పారేస్తాను, మీరు అసమ్మతి కార్యక్రమాలు మానండి అని గడ్డం పట్టుకుని బ్రతిమలాడాడు చంద్రబాబు. నెల్లూరు పర్యటన, సభలు వాయిదా వేసుకోండి అని ప్రాధేయపడ్డారు. ఆ బుజ్జగింపులేవీ వీరు పెడచెవిన పెట్టారు... బుజ్జగింపులేవీ వీరు వెపొక్కించుకోలేదు. ముఖ్యమంత్రిగా మీతో మాకేమీ పేచీలు లేవు, మీ నాయకత్వాన్ని ధిక్కరించే ప్రయత్నాలు మేము చేయడం లేదు. పార్టీ వ్యతిరేకం అనే పని ఏదీ చేయబోము. కాని చంద్రమోహన్‌రెడ్డితో

తరువ 7వ పేజీలో

## నీతికి నీరాజనం!

కోవూరు, అల్లూరు నియోజకవర్గాలలో మాజీ మంత్రి ఆదాల ప్రభాకరరెడ్డికి ఘన నీరాజనం పలికారు - జనం. సంగం సభకు బయలుదేరిన ఎమ్మెల్యేల బృందానికి - పోతిరెడ్డిపాళెం నుంచి బుచ్చిరెడ్డిపాళెం వరకు వూరూరా అనూహిత స్వాగతం ఎదురైంది. ప్రతి కూడలిలో వందల సంఖ్యలో జనం గుమికూడారు; ప్రభాకరరెడ్డి కారును నిలిపి హారతులు పట్టారు; కొందరు ఆడవాళ్లు ఏడ్పులు. పెడబొబ్బలకు లంకించుకున్నారు; వేలుకోసి నెత్తురు బొట్లు పెట్టడం వంటి దృశ్యాలు పరామూములే.

కేవలం సమీకరించిన జనం అయితే ఈ స్పందనలో ఇంత జీవం కన్పించేది కాదు; కొంత మేర స్వచ్ఛందంగా ప్రజలలో కదలిక రావడం వల్లనే మనసు చలింప చేసే సంఘటనలు తటస్థించాయనడం నిజం. ప్రభాకరరెడ్డి రాజకీయాలకు కొత్త; పెద్దగా ప్రజలతో

తరువ 7వ పేజీలో

**స్వాగతం! సుస్వాగతం!!**

జై ఎన్.టి.ఆర్.
జై చంద్రబాబు
జై జన్మభూమి



శ్రీ నారా చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి



శ్రీ ఆదాల ప్రభాకర్ రెడ్డి
మాజీ మంత్రివర్యులు
ఎమ్మెల్యే, అల్లూరు



శ్రీ ఎన్. ప్రసన్నకుమార్‌రెడ్డి
ఎమ్మెల్యే, కోవూరు



శ్రీ వంటేరు వేణుగోపాల్‌రెడ్డి
ఎమ్మెల్యే, కావలి



శ్రీ బల్లి దుర్గాప్రసాదరావు
ఎమ్మెల్యే, గూడూరు



శ్రీ కంభం విజయరామిరెడ్డి
ఎమ్మెల్యే, ఉదయగిరి



శ్రీ ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి
అధ్యక్షుడు, జిల్లా తె.దే. పార్టీ, నెల్లూరు

ప్రజాసేవే పరమావధిగా భావించి, పదవి వున్నా లేకపోయినా జిల్లా అభివృద్ధికి, పార్టీ అభివృద్ధికి ముఖ్యమంత్రి **నారా చంద్రబాబునాయుడు గారి** నాయకత్వంలో క్రమశిక్షణ కలిగిన సైనికుల్లా ప్రజల అభివృద్ధి కోసం కలసికట్టుగా నడుంబిగించి సింహపురికి విచ్చేస్తున్న మా ప్రజా ప్రతినిధులకు స్వాగతం! సుస్వాగతం!!

**తెలుగుదేశం పార్టీ పట్టణ కమిటీ :: నెల్లూరు**

# 'కొమ్మి' పనికి 'ఆహారపథకం'

పనికి ఆహార పథకం కింద జిల్లాలో పనిలేని కూలీలకు, ఆకలితో అలమటించే పేదలకు ఎంత మేర ప్రయోజనం చేకూరిందో తెలియదుగానీ, ఈ పథకం పుణ్యమా అని ఆత్మకూరు తెలుగు మాజీ రాజా 'కొమ్మి' లక్ష్మయ్య నాయుడు మాత్రం తన స్వంత పనులను చక్క దిద్దుకున్నారు. వరద బాధితుల పునరావాసం కింద తానూ ప్రయోజనం పొందారు. కొమ్మి లక్ష్మయ్యనాయుడు మాజీ ఎమ్మెల్యే అయినా ఆయన పవర్ ఏ మాత్రం తగ్గలేదనడానికి ఇది ఉదాహరణ. ఆయన చేయించమన్న పనులను నిబంధనలు తీసి ప్రక్కనపెట్టి అధికారులు పరుగులు తీసి చేస్తున్నారు. మాజీ అయ్యాక కొన్త తీరిక దొరకడంతో లక్ష్మయ్యనాయుడు చేజర్ల మండలంలోని తన స్వగ్రామం పుల్లనేని పల్లెలో రొయ్యల గుంటలు పెట్టారు. ఇటీవల వచ్చిన పెన్న వరదకు ఈ గుంటలు కొద్దిగా దెబ్బతిన్నాయి. తన డబ్బుతో వీటిని ఎందుకు మరమ్మత్తులు చేయించాలని తలచిన లక్ష్మయ్య నాయుడు మదిలో పనికి ఆహార పథకం మెరుపులా మెదిలింది. వెంటనే 5లక్షల రూపాయల పనికి పొదలకూరు ఇరిగేషన్ డిఇ రామచంద్రారెడ్డి ఎస్టిమేషన్లు రూపొందించి పనిబాధ్యతను సైతం 'కొమ్మి'కే అప్పజెప్పేశారు. ఆయన యంత్రాలు వినియోగించి ఈ పని పూర్తి చేసి తన రొయ్యల గుంటలను పటిష్ట పర్చుకొన్నారు. అంతటితో పూరుకోక రోడ్డు నిర్మాణ పనికి, పనికి ఆహార పథకంలోనే మరో ఐదు లక్షల రూపాయలను కొమ్మి మంజూరు చేయించి ఈ పని సైతం చేయించారు. ఈ ప్రాంత ప్రజలు ఆలస్యంగా ఈ విషయం తెలుసుకొని తమకు మూడు లక్షలిస్తేనే ఈ పని పూర్తి చేస్తామని, పనికి ఆహార పథకంలో మంజూరైన నిధులను యంత్రాలతో ఏ విధంగా వాడుతారని

## జిల్లావార్తలు

12తేది పొదలకూరు ఇరిగేషన్ డిఇని నిలదీశారు. కొమ్మి లక్ష్మయ్యనాయుడు అడిగితే పనులు మంజూరు చేయకుండా వుండే ధైర్యం నాకుందా అని ప్రజల ముందు వాపోయారట. పనికి ఆహార పథకపు నిధులను వ్యక్తుల స్వంత పొలాల పటిష్టతకు విడుదల చేసిన డిఇపై కలెక్టర్ విచారణ జరిపి తగిన చర్య తీసుకోవాల్సి వుంది.

### సగం ధరకే రొయ్యల రైతులకు విద్యుత్!

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ ఆదేశాల మేరకే రొయ్యల రైతులకు మీటార్లు ఏర్పాటు చేసి, యూనిట్‌కు కేవలం రూపాయి అరవై ఐదు పైసలు వసూలు చేస్తున్న విషయాన్ని రొయ్యల రైతులు గ్రహించాలని ట్రాన్స్‌కో ఎస్.ఇ. నరసింహారెడ్డి చెప్పారు. తోటపల్లిగూడూరులో రొయ్యల రైతులు విద్యుత్ సబ్‌స్టేషన్‌పై దాడికి దిగడమై బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ సబ్సిడీ రూపంలో సగం ధరకే రొయ్యల రైతులకు విద్యుత్ ఇస్తున్నా ఆందోళనకు దిగడం సమంజసం కాదన్నారు. రైతులు 16 సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లు అనవసరంగా తగులబెట్టారు. అదే విధంగా సబ్ స్టేషన్‌లోని స్టోర్ రూంను ధ్వంసం చేశారు. ఈ పనికి పాల్పడిన 45మంది రొయ్యల రైతులపై కేసులు పెట్టాం. వీరిలో 14 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. తోటపల్లి గూడూరులో రొయ్యల రైతుల విజృంభణను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన అక్కడ పోలీస్ పికెట్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. రొయ్యల రైతులు ట్రాన్స్‌కో పరిస్థితిని కూడా అర్థం చేసుకొని సహకరించాలన్నారు.

### ట్రాన్స్‌కో ఆస్తి ప్రజలదే!

ట్రాన్స్‌కో ఆస్తులు ప్రజవేనని వాటికి నష్టం కల్గిస్తే ఆ భారం మళ్లీ

కొరవ 8వ పేజీలో




వెంకటగిరి, బంగారుపల్లి గ్రామ వరద బాధితులకు స్వర్ణభారతి ట్రస్ట్ ద్వారా సహాయమందిస్తున్న కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి వెంకయ్య నాయుడు కుమార్తె దీప. ప్రక్కన ట్రస్ట్ సభ్యురాలు శ్రీమతి కూడా వున్నారు.

# ఆవేదనే ఆక్రోశమైంది!

తోటపల్లి గూడూరు మండలంలో రొయ్యల సాగుచేసే రైతుల కోపం కట్టలు తెంచుకొంది. వారి ఆవేదన ఉద్యమ రూపం దాల్చింది. విద్యుత్ శాఖ అనుసరిస్తున్న ఉదాసీన వైఖరిని నిరసిస్తూ 11తేది చెన్నపల్లిపాళెం విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించడంతో పాటు, 12 సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లను దగ్ధం చేశారు. రొయ్యలగుంటలకు మీటర్ల విధానాన్ని రద్దు చేసి, త్రీ ఫేస్ ద్వారా 15గంటల పాటు విద్యుత్‌ను సరఫరా, సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ల రద్దు, 11కెవి లైను పునరుద్ధరణ వంటి సమస్యలు పరిష్కరించాలంటూ రెండువేల మంది రైతులు చెన్నపల్లిపాళెంకు స్వచ్ఛందంగా చేరుకొన్నారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో సబ్‌స్టేషన్ వద్దకు చేరుకొన్న కోడూరు, పోతిరెడ్డిపాళెం, కొత్తకోడూరు, నెల్లిమిట్టకండ్రిగ, మహలక్ష్మీపురం, కొత్తపాళెం, పాట్లపూడి, వీలుకానిపల్లి

### ఉద్యమించిన రొయ్యల రైతులు

రైతులు విద్యుత్ ఎఇ శ్రీనివాసరావును ఘెరావ్ చేశారు. ఉన్నతాధికారులు వచ్చి సమాధానం చెబితేనే చెన్నపల్లిపాళెం సబ్‌స్టేషన్ నుంచి కదులుతామని హఠం పట్టి కూర్చున్నారు. ట్రాన్స్‌కో డిఇ

కొరవ 8వ పేజీలో


# శ్రద్ధాంజలి



**శ్రీ వేనాటి మునిరెడ్డి**

చైర్మన్, నెల్లూరు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్, నెల్లూరు

నాకెంతో ఆప్తులు, తెలుగుదేశం పార్టీకి విధేయులు, నిరాడంబరులు, రాజకీయాలలో నిక్కచ్చిగా వ్యవహరించే

## వేనాటి మునిరెడ్డి గారి

మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు. ఆయన కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ... ఆయన ఆత్మకు చిరశాంతిని కలుగజేయాలని భగవంతుని ప్రార్థిస్తూ ...

## సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖామాత్యులు

Registered : RN 1156 / 57
No. Pig. / RNP / 52 / 6 / 2000


# ఉత్తరక్రియలు

జననం :
02-12-1944



మరణం :
05-12-2001

మా ఇంటి దైవం. మా హృదయాల్లో నిండిన రూపం,
మాకు వెలుగు చూపిన దీపం, మాకు మార్గదర్శి, మా పెద్దాయన

## శ్రీ వేనాటి మునిరెడ్డి గారు

ఛైర్మన్, ది నెల్లూరు కో-ఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంక్, నెల్లూరు
తేది. 05-12-2001 బుధవారము పరమపదించినారు.
వారి ఆత్మకు శాంతిని చేకూర్చమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

**నిలువు తేది. 19-12-2001 బుధవారము**
**పెద్దకర్మ తేది. 20-12-2001 గురువారము**

దొరవారిసత్రము మండలం, మావిళ్ళపాడు గ్రామములోని
మా స్వగృహమునందు జరుగును. కావున తెలియజేయడమైనది.

---

తల్లి : **వనమ్మ** భార్య : **వసంతమ్మ**

తమ్ముడు : వేనాటి రామచంద్రారెడ్డి - విజయలక్ష్మి
కుమారులు : వేనాటి సురేష్‌రెడ్డి - నిశిత
సతీష్‌రెడ్డి, సుమంత్‌రెడ్డి,
కుమార్తె : శ్వేత